

జయశంకర్‌కు ఘన నివాళి 2



2 సెల్‌ఫోన్ల చోరీ నిందితుడి అరెస్ట్



అనుమానాస్పద స్థితిలో లెక్చరర్ మృతి 2

www.aksharatoday.com
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
21-6-2025 (SATURDAY) NIZAMABAD/KAMAREDDY EDITION PAGES-2

## ఎస్సారెస్పీకి స్వల్ప ఇన్‌ఫ్లో

**అక్షరటుడే, ఆర్మూర్:** శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి స్వల్పంగా ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ఎగువన కురిసిన వర్షాలకు ప్రాజెక్టులోకి 2,054 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. కాగా.. ఆవిరి రూపంలో 268 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ప్రాజె క్టు పూర్తి నీటిమట్టం 80.5 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 14.103 టీఎంసీల నీటినిల్వ ఉంది.



కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న కేశవేణు

## కలెక్టర్‌ను కలిసిన నుడా ఛైర్మన్ కేశవేణు

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణారెడ్డిని నుడా ఛైర్మన్ కేశవేణు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. కేశవేణుతో పాటు నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పార్థసారధి పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశానికి ఎంపికలు

**అక్షరటుడే, ఇందూరు:** రాష్ట్రంలోని హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ లోని స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతిలో ప్రవేశానికి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా అధికారి ముత్తెన్న తెలిపారు. ఈనెల 22వ తేదీ వరకు మండల స్థాయిలో ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో ఈనెల 25న జిల్లా స్థాయి ఎంపికలు ఉంటాయన్నారు. విద్యార్థులు ఆధార్ కార్డు, బోనఫైడ్, బర్త్ సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, మూడో తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్‌తో హాజరుకావాలని సూచించారు.

## మంత్రిని కలిసిన మానాల మోహన్ రెడ్డి



**అక్షరటుడే నిజామాబాద్ సిటీ:** రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ శాఖ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం హైదరాబాద్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించారు.



నగరంలోని శ్రీరామా గార్డెన్‌లో యోగా చేస్తున్న ప్రజలు

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం











మరిన్ని చిత్రాలు 2లో..

ఉమ్మడిజిల్లాలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లా కేంద్రాలతో పాటు పట్టణాలు, గ్రామాల్లో వివిధ సంస్థల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాఠశాలల్లో విద్యార్థులు యోగాసనాలు వేశారు. నిజామాబాద్‌లో ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, సీపీ సాయిచైతన్య, తెయూలో వీసీ యాదగిరి, కామారెడ్డిలో ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి, కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగా భాగం చేసుకోవాలని సూచించారు. - అక్షరటుడే, నెట్‌వర్క్



నగరంలో యోగాసనాలు వేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా





యోగసనం వేస్తున్న సీపీ సాయి చైతన్య



నాగన్న దిగుడు బావిలో కలెక్టర్ అశిష్ సంగ్వాన్



కామారెడ్డిలో ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి ఆసనాలు



ఆసనాలు వేస్తున్న ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి

## దేశ సంపదను ప్రైవేటుపరం చేస్తున్న కేంద్రం





**అక్షరటుడే ఇందూరు:** కేంద్ర ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దారపోస్తోందని టీయూసీఐ జాతీయ అధ్యక్షుడు అమ్రిష్ పటేల్ ఆరోపించారు. టీయూసీఐ రాష్ట్ర మహాసభల సందర్భంగా శనివారం రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి పాత కలెక్టరేట్ మైదానం వరకు కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగాన్ని పెంచుతున్నారన్నారు.

**కార్మిక వ్యతిరేక చట్టాలను వెనక్కి తీసుకోవాలి**

కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, సూర్యం మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదన్నారు. సభలో టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్, పద్మ, హనుమేష్, సహాయ కార్యదర్శులు రాజన్న, రామయ్య, వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

## లింగంపేట కార్యదర్శికి షోకాజ్



**అక్షరటుడే, లింగంపేట:** విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించిన లింగంపేట పంచాయతీ కార్యదర్శిపై కలెక్టర్ ఆశిష్ సంగ్వా న్ చర్యలు తీసుకున్నారు. లింగంపేటలో నాగన్న దిగుడుబావిలో శనివారం యో గాసనాలు వేశారు. కార్యక్రమం ముగిసిన అనంతరం కలెక్టర్ లింగంపేట గ్రామాన్ని సందర్శించారు. గతేడాది డయేరియా బారిన పడిన వాళ్ల ఇళ్లను తనిఖీ చేశారు. గ్రామాల్లో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండడంతో కార్యదర్శికి షోకాజ్ నోటీసు ఇవ్వాలని డీపీవో మురళిని ఆదేశించారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

**అక్షరటుడే, ఇందూరు:** పొదుపు సంఘాల మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ అన్నారు. శనివారం నగరపాలక సంస్థ మెప్మా ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. నగరంలోని ఆయా మహిళా సంఘాల ప్రతినిధులు, వీధి వ్యాపారులు తినుబండారాలను విక్రయించారు.

**మహిళలు ఆర్థికంగా ఎదగాలి..**

**బోధన్:** స్వయం సహాయక గ్రూపులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. బోధన్ మున్సిపాలిటీ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో సహాయం సహాయక బృందాల ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను సబ్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటనారాయణ, మెప్మా ఇన్‌ఛార్జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





నగరంలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో ఫుడ్ ఫెస్టివల్.. బోధన్ పట్టణంలో..



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అక్షరటుడే, నిజాంసాగర్:** పెద్దకొడప్గల్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో శనివారం కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద రోగులకు సీఎంఆర్ఎఫ్ వరంలాంటిదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్ప మోహన్, మల్లప్ప పటేల్, మొహియుద్దీన్ పటేల్, మొగులాగౌడ్, పర్వయ్య, గంగాగౌడ్, ఇస్మాయిల్ పటేల్ తదితరులున్నారు.

## మంత్రిని కలిసిన అంబేద్కర్ సంఘం నాయకులు



**అక్షరటుడే, బాన్సువాడ:** రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని బాన్సువాడ అంబేద్కర్ సంఘం డివిజన్ నాయకులు శనివారం కలిశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నర్సింలు, డివిజన్ అధ్యక్షుడు దేశాయిపేట్ ప్రశాంత్ కుమార్, మాజీ సర్పంచ్ సాయిలు, డివిజన్ నాయకులు మన్నె నాగ భూషణం, హన్మాజీపేట్ సాయిలు, దొనకంటి వినోద్ కుమార్, పరిమళ సాయిలు, బయ్యని కృష్ణ ఉన్నారు.

## గడ్డి మందు తాగిన యువకుడి మృతి

**అక్షరటుడే ఇందల్వాయి:** కడుపునొప్పి భరించలేక ఓ యువకుడు గడ్డిమందు తాగగా.. చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఎస్సై సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన నాగుల హరికృష్ణ (22) కడుపునొప్పి భరించలేక మూడురోజుల క్రితం గడ్డి మందు తాగాడు. వెంటనే కుటుంబీకులు నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. చేతికందిన కొడుకు అకాలమరణం చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో లెక్చరర్ మృతి

**అక్షరటుడే, బాన్సువాడ:** అనుమానాస్పద స్థితిలో పార్ట్‌టైం లెక్చరర్ మృతి చెందింది. ఈ ఘటన నస్రుల్లాబాద్ మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మోర్తాడ్ మండలం గాండ్లపేట గ్రామానికి చెందిన స్వప్న(34) నస్రుల్లాబాద్ మండలం దుర్కిలోని గిరిజన గురుకుల పాఠశాలకళాశాలలో పార్ట్ టైం లెక్చరర్‌గా మూడేళ్లుగా పనిచేస్తోంది. శుక్రవారం ఉదయం కోదాడలో టెట్ ఎగ్జామ్ రాసి వచ్చి కళాశాలలో రాత్రి నైట్‌డ్యూటీ చేసింది. అనంతరం రాత్రి పిల్లలతో కలిసి నిద్రించి ఉదయం లేవలేదు. దీంతో విద్యార్థినులు ప్రిన్సిపల్‌కు సమాచారం ఇచ్చారు. బాన్సువాడ ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు తెలిసింది. స్వప్న తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఉత్సాహంగా యోగా డే..

ఉమ్మడి జిల్లాలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో చిన్నారులు ఉత్సాహంగా ఆసనాలు వేసి అబ్బురపర్చారు. వృద్ధులు సైతం ఆసనాలు వేసి నలుగురికి స్ఫూర్తిగా నిలిచారు. - అక్షరటుడే, నెట్‌వర్క్



తెలంగాణ యూనివర్సిటీలో ఆసనాలు వేస్తున్న రిజిస్ట్రార్ యాదగిరి తదితరులు



నగరంలోని మెడికవర్ ఆస్పత్రిలో యోగా డే సందర్భంగా మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్ అలీ



బోధన్‌లో..



మాచారెడ్డి కేజీబీవీలో..



సారంగపూర్‌లోని సెంట్రల్ జైలులో..



నిజామాబాద్ రైల్వే స్టేషన్‌లో..



బాన్సువాడ పట్టణంలో..



బాన్సువాడలో ఆయుష్ ఆధ్వర్యంలో..



నగరంలో బీజేపీ ఖిల్లా మండల శాఖ ఆధ్వర్యంలో..



బోధన్ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో..



క్యాసంపల్లి పాఠశాలలో..



లింగంపేటలోని సజ్జన్‌పల్లి పాఠశాలలో..



లింగంపేట సరస్వతి శిశుమందిర్ స్కూల్‌లో..



మహమ్మద్‌నగర్‌లో..



పిట్లంలోని ఆర్యసమాజ్‌లో..



బీబీపేటలో..



లింగంపేట మండల కేంద్రంలో..



పోతంగల్ మండల కేంద్రంలో..



జానకంపేట్‌లో..

## సెల్‌ఫోన్ల చోరీ కేసులో నిందితుడి అరెస్ట్



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** రైళ్లలో ప్రయాణికుల నుంచి మొబైల్ ఫోన్లను దొంగలిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వేఎస్సై సాయి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ద్వారకానగర్‌కు చెందిన సయ్యద్ మాజీద్ (27) తరచూ ట్రెయిన్లలో తిరుగుతూ సెల్‌ఫోన్లు చోరీ చేసేవాడు. ఈ క్రమంలో శనివారం సైతం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా, పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో నాగర్‌సోల్, షిర్డి సాయినగర్ ట్రైన్లలో ప్రయాణికుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు దొంగిలించినట్లు అంగీకరించాడు. ఈ మేరకు అతని వద్ద నుంచి వాటిని స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి నివాళి



**అక్షరటుడే, బాన్సువాడ:** జయశంకర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి బాన్సువాడ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ సమయంలో జయశంకర్ చేసిన కృషి మరువ లేనిదన్నారు. కార్యక్రమంలో టీయూఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఉడుత గంగాధర్ గుప్తా, ఉపాధ్యక్షుడు బాబాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గంజివార్ చందు, భీమానాయక్, కృష్ణ, భాస్కర్ గౌడ్, దత్తు, గంగారాం, కాల్వశ్యామ్, మారుతి, వెంకటి, యోగి, పవన్ పాల్గొన్నారు.